Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి  సంపుటి (Vol) : 7  సంచిక (Issue) : 162  పేజీలు (Pages) : 8  వెల : రూ. 2.00  ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 3 - 1 - 2026

94406 62699  rajadhanivartalu  rajadhaniv  www.rajadhanivartalu.com  RNI No.: APTEL/2019/77985  Postal regd: GTR/114/2025-27  స్థాపితం : 2015

## ఆర్మీ క్యాంపులో భారీ అగ్నిప్రమాదం



**జోషిమఠ్:** ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌లో శుక్రవారం నాడు భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఔలి రోడ్డులో ఉన్న ఆర్మీ క్యాంప్‌లోని స్టోర్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు చుట్టు పక్కల కమ్ముకోవడంతో అత్యవసర సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు విస్తరించ కుండా వెంటనే అదుపులోకి తెచ్చాయి. ప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

**గతంలోనూ..**

గత ఏడాది మేలో కూడా లెహ్‌లోని డిగ్రీ కాలేజీ సమీపంలో ఉన్న ఆర్మీ క్యాంపులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటలు సమీపంలోని భవంతులకు విస్తరించడంతో స్థానిక పోలీసులు, ఆర్మీ సిబ్బంది, అగ్నిమాపక బృందాలు సమన్వయంతో మంటలను అదుపుచేశాయి. ఈ ప్రమాదంలో ఎవరూ మృతి చెందలేదు. అయితే ప్రమాదానికి కారణాలను మాత్రం అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. దీనికి ముందు గత జనవరిలో జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఉన్న ఆర్మీ క్యాంటిన్‌లోనూ అగ్నిప్రమాదం జరిగింది. బదామీ బాఘ్ కంటోన్మెంట్ ఏరియాలో జరిగిన ఈ ఘటనలో తీవ్రగాయలతో ఒక పౌరుడు మృతి చెందాడు.

## రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

## నూతన సంవత్సర కానుక : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**- రాష్ట్ర వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి సమీక్ష - గత ప్రభుత్వంలో నాటి సీఎం ఫోటోలతో భూమి హక్కు పత్రాల పంపిణీ - నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజల అసంతృప్తి నేపథ్యంలో... రీ సర్వే తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని కూటమి హామీ - ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం - రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీ ప్రారంభం - జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం - నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ - వేలాది గ్రామాల్లో సంబరంగా మొదలైన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ - జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న పాసుపుస్తకాలు పంపిణీపై సర్వత్రా హర్షం - పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంపై మంత్రులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ - పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి వివరించిన రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్**


**అమరావతి, (రాజధాని వార్తలు):** ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాజముద్రతో కొత్త పాసు పుస్తకాల పంపిణీ రైతులకు నూతన సంవత్సర కానుక. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేరుస్తోంది. గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారు. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యం. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశాం. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోంది. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు తగలేశారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం అనేది



ప్రథమ కర్తవ్యం కావాలి... నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలి. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువ చొరవ తీసుకోవాలి. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

## టోల్ వసూళ్లను నిలిపేయండి.. కేంద్రమంత్రికి టీడీపీ ఎంపీ విజ్ఞప్తి

**అమరావతి, (రాజధాని వార్తలు):** సంక్రాంతి సందర్భంగా టోల్ ప్లాజాలో టోల్ వసూళ్లను నిలిపివేయాలంటూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని టీడీపీ ఎంపీ సనా సతీష్ కోరారు. సంక్రాంతికి హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఏపీలోని సొంత గ్రామాలకు వస్తారని..ఫలితంగా హైదరాబాద్–విజయవాడ రహదారిపై విపరీతమైన రద్దీ ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని టోల్ వసూళ్లు నిలిపి వేయాలని కేంద్రాన్ని కోరారు. సంక్రాంతి పండుగ కారణంగా హైదరాబాద్‌లో ఉంటున్న ఏపీ వాసులు పెద్దఎత్తున తమ తమ స్వస్థలాలకు వెళ్తుంటారని.. ఫలితంగా హైదరాబాద్– విజయవాడ రహదారిపై తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందన్నారు ఎంపీ సనా సతీష్. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పంతంగి, కొర్లపహడ్, చిల్లకల్లు, కీసర టోల్ ప్లాజాల వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడి గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతుందన్నారు. ఈ కారణంగా తెలుగు ప్రజలకు సమయం ఆదా అవ్వడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు టోల్



ప్లాజాల వద్ద టోల్ వసూళ్లను మాఫీ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు ఎంపీ సనా సతీష్. దీనివలన ప్రయాణం సాఫీగా జరిగి ఇళ్లకు క్షేమంగా చేరుకుంటారని అన్నారు. సంక్రాంతి పండుగను అందరూ సాంప్రదాయబద్ధంగా జరుపుకునేందుకు అవకాశం కలుగుతుందని.. తమ విజ్ఞప్తిని పరిశీలించాలంటూ కేంద్ర మంత్రిని కోరారు ఎంపీ.

## నేడు కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్




**అమరావతి, (రాజధాని వార్తలు):** నేడు (శనివారం) తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. శనివారం పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్‌కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ఛైర్మన్‌తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. ఈ నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్‌తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదు.. మంత్రి నారాయణ ఫైర్



**అమరావతి, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. శుక్రవారం నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి నారాయణ. రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొన సాగుతున్నాయని స్పష్టం చేశారు. రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. గత ప్రభుత్వం వారి కాంట్రాక్టులు కూడా రద్దు చేయలేదని ప్రస్తావించారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అమరావతిలో వర్షాలతో రెండు నెలలు పనులు జరుగలేదని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. పనులు జరుగుతున్న ప్రాంతాల లెవెళ్ల ఆధారంగా గ్రామాల రోడ్లు లెవెల్ చేస్తామని వివరించారు. అమరావతిలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2058కి జనాభా ఎంత పెరుగుతోందనే అంచనాతో వర్షపు నీరు, డ్రైన్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించేందుకు కొంత సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. రెండు నెలల తర్వాత మళ్లీ ఈ గ్రామాలకు వస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## స్వగ్రామానికి జవాన్ సత్యనారాయణ మృతదేహం..అంత్యక్రియలకు ఏర్పాట్లు




**పశ్చిమగోదావరి, (రాజధాని వార్తలు):** పశ్చిమగోదావరి జిల్లాలోని కాళ్ల మండలం బొండాడపేట గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బొర్రా సత్యనారాయణ (26) ఢిల్లీలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. జవాన్ మృతితో బొండాడపేట గ్రామం మొత్తం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. దేశ సేవలో నిమగ్నమైన యువ సైనికుడు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోవడం పశ్చిమగోదావరి జిల్లాలో తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. బొర్రా సత్యనారాయణ భారత సైన్యంలో విధులు నిర్వహిస్తూ, క్రమశిక్షణతో పాటు దేశభక్తితో గుర్తింపు పొందిన జవాన్ బొర్రా సత్యనారాయణ అని స్థానికులు పేర్కొంటున్నారు. ఆయన మృతి వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. బొర్రా సత్యనారాయణ మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి తరలించారు. అక్కడి నుంచి సైనిక, ప్రభుత్వ అధికారుల సమక్షంలో మృతదేహాన్ని స్వగ్రామమైన బొండాడపేటకు తీసుకెళ్లారు. ఆర్మీ అధికారులు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిం చడానికి ఏర్పాట్లు చేశారు. బొండాడపేట గ్రామంలో జవాన్ సత్య నారాయణకు ఘన నివాళులు అర్పించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు జవాన్ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. యువ వయసులోనే దేశ రక్షణ కోసం సేవలం దించిన సత్యనారాయణ మృతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని లోటుగా రాజకీయ నేతలు, గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం అందిస్తా మని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే ఆర్మీ నిబంధనల ప్రకారం పరిహారం, ఇతర సదుపాయాలు కుటుంబానికి అందనున్నట్లు సమాచారం. మరోవైపు.. ఢిల్లీలో జరిగిన రైలు ప్రమాదంపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే దేశానికి సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన ఈ యువ జవాన్ త్యాగాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని గ్రామస్తులు భావోద్వేగంగా తెలిపారు. బొర్రా సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి దేవుడు మనో ధైర్యం ఇవ్వాలని గ్రామస్తులు ప్రార్థించారు.

## రణరంగాన్ని తలపించిన జల్లికట్టు.. యువకులకు గాయాలు

**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలం శానంభట్లలో న్యూఇయర్, సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయ జల్లికట్టు (పశువుల పండుగ) వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలో యువకులు కోడె గుత్తలను నిలువరించడానికి ప్రయత్నించడంతో పల్లె వీధులు రణరంగంగా మారాయి. ఈ జల్లికట్టు వేడుకల్లో పశువులను క్రమంగా నిలువరించే సమయంలో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. జల్లికట్టులో గాయపడినవారిని 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. గతంలో పల్లెలోని పశువులతో జల్లికట్టు జరిగేది. కానీ కొత్త సంప్రదాయం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకల నుంచి సుమారు 200 పరుస కోడె గిత్తలను యువకులు ఊరులోని వీధుల్లో ఉరికించారు. ఈ విధానం ప్రమాదకరంగా మారింది. అయితే, రెండు సంవత్సరాల క్రితం ఊరి పెద్దలు కలెక్టర్, పోలీసులకు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు. జల్లికట్టు సమయంలో ఇరుకువీధుల్లో పదునైన కొమ్ములతో గిత్తలను ఉరికించడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగింది. ఈ క్రమంలో గ్రామంలో



80 మంది పోలీసులు కట్టుదిట్టంగా భద్రత ఏర్పాటు చేశారు. ఈ వేడుకను దగ్గరుండి పోలీసులు పర్యవేక్షించారు. ఈ సంప్రదాయంపై ప్రజల నుంచి విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు జల్లికట్టును సంక్రాంతి సంస్కృతి, పల్లె ఆనందంగా చూస్తున్నారు. మరికొందరు మాత్రం ఈ ఆటను అత్యంత ప్రమాదకరమైనదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులు, భద్రతా దళాలు ప్రతి ఏడాది ఈ వేడుకలను నిలువరించడానికి ప్రయత్నిస్తున్నారు. జల్లికట్లు నిర్వహించే సమయంలో సరైన భద్రతా ప్రమాణాలూ, గాయాల నివారణా చర్యలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# 25 కళాసంఘాల ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంబరాలు

**- గౌరవ అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డికి న్యూ ఇయర్ విషెస్ - కృష్ణారెడ్డిని సత్కరించిన 25 కళా సంఘాల ప్రతినిధులు**

**- హొటల్స్, సినిమా, మళయాళీ అసోసియేషన్ సభ్యుల సత్కారం - కళాకారులకు అండగా ఉంటానన్న అమరావతి కృష్ణారెడ్డి**
















**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కళాకారులకు తన జీవితాంతం అండగా ఉంటానని, వారికి ఏ అవసరం వచ్చినా ముందుంటానని 25 కళా సంఘాల గౌరవ అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా ఆయన్ను నెల్లూరులోని 25 కళా సంఘాల కార్యాలయంలో కళాకారులు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కళా సంఘాల కన్వీనర్లు దోర్నాల హరిబాబు, షేక్ అమీర్ జాన్, బాచి ఆధ్వర్యంలో 25 కళా సంఘాలకు చెందిన వందలాది మంది కళాకారులు అమరావతి కృష్ణారెడ్డిని గురువారం కలిశారు. పుష్పగుచ్ఛాలు, బొకేలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు అండగా ఉన్న కృష్ణారెడ్డిని జీవితాంతం గుర్తుంచుకుంటామని కళాకారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం అమరావతి కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 25 కళా సంఘాలను స్థాపించి 24 ఏళ్లు పూర్తయ్యిందని, అప్పటినుండి నేటి వరకూ గౌరవ అధ్యక్షునిగా కళాకారులు తనను ఎంతగానే అభిమానిస్తూ ఆప్యాయతలను చూపుతున్నారని గుర్తు చేసుకున్నారు. ఎవరికి వారు పనుల్లో ఎంత బిజీగా ఉన్నా నూతన సంవత్సరం రోజున తనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో సంతోషంగా ఉందన్నారు. కళాకారులకు అండగా ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా ముందు తానే ఉంటానని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కళాకారులందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు 25 కళాసంఘాల ప్రతినిధులు, సభ్యులే కాకుండా రాష్ట్ర హొటల్స్ అసోసియేషన్, సినిమా అసోసియేషన్, మళయాళీ అసోసియేషన్ సభ్యులు కూడా అమరావతి కృష్ణారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిచే వారు కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కోసూరు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రఘోత్తమ తీర్థ ఆరాధన




**కాకినాడ, (రాజధాని వార్తలు):** ఉత్తరాది మఠ యతివరేన్యులు శ్రీ రఘోత్తమ తీర్థుల ఆరాధన మహోత్సవ కార్యక్రమాలు స్థానిక మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించబడింది. తొలుత చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ రఘోత్తమ తీర్థుల బృందావనానికి విశేష పంచామృతాభిషేకము పుష్పాలంకరణ పట్టు వస్త్రాల సమర్పణ మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆచార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ రఘోత్తమ తీర్థుల తైల వర్ణ చిత్రపటంతో కోపల్లె శేషగిరిరావు ఆధ్వర్యంలో భక్తులందరూ ప్రదక్షిణ పూర్వకంగా ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్తరాది మఠ పీఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆదేశానుసారం కోటి సార్లు దేశవ్యాప్తంగా శ్రీ రఘోత్తమ తీర్థ స్తోత్ర పారాయణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. శ్రీహరి వాయు స్తుతి మరియు శ్రీ రఘుత్తమ తీర్థ స్తోత్ర సామూహిక పారాయణ కార్యక్రమాన్ని భక్తులు చేశారు. అనంతరం రామారావుపేటలో ఉన్న మధ్వసభలో కమిటీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలతో అలంకార బ్రాహ్మణ పూజలో భాగంగా



యాతగిరి పరశురా ఆచార్యులు, చిల్లరగే హనుమంత ఆచార్, యాతగిరి మద్వేష్‌లను సత్కరించారు. స్వామీజీ ఆదేశానుసారం లక్ష బ్రాహ్మణ భోజనం కార్యక్రమంలో భాగంగా మధ్వ గృహస్థులందరూ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాచూరి శేషగిరిరావు, వేముగంటి రాము, డాక్టర్ యాతగిరి పరశురాం, డాక్టర్ సుసర్ల వెంకటరమణ టంకశాల సత్యనారాయణ మూర్తి, అధరాపరపు మూర్తి, సుసర్ల చలపతి, పన్యాల బుజ్జి, జమ్మి కృష్ణారావు, రామ్మూర్తి, కోటి అనంతయేశ్వరరావు, యాతగిరి రఘోత్తమ పలువురు పాల్గొన్నారు.

# సిపిఎం నేత అమరజీవి కుడుపూడి సూర్యనారాయణ సేవలు చిరస్మరణీయం

**- 23వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య భవన్‌లో నివాళి**



**కాకినాడ, (రాజధాని వార్తలు):** సిపిఎం కాకినాడ పట్టణ కమిటీ సభ్యులుగా, ఇంద్ర పాలెం శాఖ కార్యదర్శిగా విశేషమైన కృషి చేసిన అమరజీవి కామ్రేడ్ కుడుపూడి సూర్యనారాయణ సేవలు చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు తెలిపారు. కుడుపూడి సూర్యనారాయణ 23వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం సుందరయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ముందుగా సత్తిరాజు, వర్మలు సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దువ్వ శేష బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా రిటైర్ అయిన కుడుపూడి సూర్యనారాయణ కమ్యూనిస్టు ఆశయాలకు అనుగుణంగా జీవిస్తూ వివిధ ప్రజాసంఘాలకు తోడ్పాటు అందించారని పేర్కొన్నారు. ప్రజాశక్తి పత్రిక, బుక్ హౌస్ నిర్వహణకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నిరంతరం ప్రజాసేవ చేసిన కుడుపూడి సూర్యనారాయణ ఆచరణ నేటి తరం కార్యకర్తలకు మార్గదర్శకం చూపిస్తుందన్నారు. సిపిఎం నగర్ కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ఇంద్రపాలెం గ్రామ సమస్యలు పరిష్కారంలో అభివృద్ధి కొరకు కృషి చేసిన గ్రామ పెద్దలలో ఒకరిగా సూర్యనారాయణ తగిన పాత్ర పోషించారని తెలిపారు. విద్యార్థులను చదువుల్లో, యువతను ఉపాధి విషయంలో నిరంతరం ప్రోత్సాహించారన్నారు. ఇతరుల కష్టాలను చూసి తనవారి కష్టాలుగా భావించి కృషి చేసేవారే నిజమైన కమ్యూనిస్టు అని, ఇటువంటి కోవలో సూర్యనారాయణ నిలిచారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు ప్రజా సేవ కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, కె. నాగజ్యోతిలతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, అనపర్తి ఏడుకొండలు, జి.భూలక్ష్మి, టి.రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నూతన సంవత్స రాన్ని పురస్కరించుకుని ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా వేడు కలు నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అలాగే పోలీస్ విభాగం, జీవీఎంసీ, రెవిన్యూ శాఖలకు చెందిన అధికా రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా విశాఖపట్నం నగర మేయర్ పీల శ్రీనివాస్ రావుని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్‌ని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సౌహార్ద్ర వాతావ రణంలో, ఉత్సాహ భరితంగా కొనసాగింది.

# కందాడు దళిత రైతులకు న్యాయం చేస్తాం : జిల్లా కలెక్టర్



**తిరుపతి, (రాజధాని వార్తలు):** ఏర్పేడు మండలంలోని కందాడు దళిత రైతులకు న్యాయం చేస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు. గుడిమల్లం పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్‌ను ఏర్పేడు దళిత రైతులు కలిసి మిలిటరీ ఉద్యోగి వెంకట రమణమ్మ తాము సాగు చేస్తూ వున్న భూమిలో కంచె వేసి అన్యాయం చేస్తోందని వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్, ఆర్డిఓ భాను ప్రకాష్‌ను ఆదేశిస్తూ ఫీల్డ్ విజిట్ చేసి దళితులకు న్యాయం చేయాలని ఆదేశించ్చారు. ఈ సందర్భంగా ఏర్పేడు దళిత రైతులు కళావతి, కామేశ్వరి, సెల్వి, చెంగల్ రాయులు తదితరులు కలెక్టర్‌ను కలిసి తమ భూములు తమకే ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరి వేడుకున్నారు.

# 2025లో సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందించాం

**- రాష్ట్రంలో రామరాజ్యాన్ని నెలకొల్పుతున్నాం - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి - దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసాం - కొంతమంది సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు - ఎవరెన్ని కుట్రలు, అసత్య ప్రచారాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని ఏమి చేయలేరు...అభివృద్ధిని అడ్డుకోలేరు - ప్రజల అభీష్టం మేరకే జిల్లాల పునర్ విభజన ప్రక్రియ చేపట్టాం - నెల్లూరు జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు కలువాయి సైదాపురం రాపూరు మండలాలు నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాం - కృష్ణపట్నం పోర్టును కూడా నెల్లూరుకే కేటాయించారు - గూడూరు నియోజకవర్గంలోని మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలపడం శుభ పరిణామం - ప్రజల ఆమోదంతో పనిచేసే ప్రభుత్వం ఇది - పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుతో పారిశ్రామిక ప్రగతి వైపు రాష్ట్రాన్ని పయనింప చేస్తున్నాం - ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించాం - ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని మరింత వేగంగా కొనసాగిస్తాం : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందించి సూపర్ హిట్ కొట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్న తనకు, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం గర్వకారణమని అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ ప్రభుత్వ పాలనలో మీడియా కూడా ఎంతో కీలకంగా పని చేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందని చెప్పారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ ఏడాది చివరి రోజు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించామని, కానీ కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాను అడ్డు పెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లు, స్త్రీశక్తి పథకం కింద మహిళల



ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.వెయ్యి కోట్లకు పైగా, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి ఇప్పటివరకు 4 కోట్ల మందికి భోజనాలు అందించామని, త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాటలకే పరిమితమైన గత ప్రభుత్వాలకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం చట్టం చేసి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ



ద్వారా ఒకే రోజు 15,941 ఉద్యోగాలు, పోలీస్ శాఖలో 5,747 ఖాళీల భర్తీ చేశామని తెలిపారు. గత వైసీపీ పాలనలో మిగిలిపోయిన 84 లక్షల టన్నుల చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నామని, రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3,000 కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టామని వివరించారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త పాలసీలు తీసుకొచ్చామని, ప్రతి జిల్లాకు ఒక పోర్టు వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో రూ.13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. విదేశీ సంస్థలు ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలను సరిచేశామని చెప్పారు. దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. వేద విద్యను ప్రోత్సహిస్తున్నామన్నారు. 492 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఆలయాలను ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జిల్లాలో రేపటి నుంచి రెవెన్యూ సదస్సుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, రెవెన్యూ సదస్సులను ప్రారంభించి ప్రభుత్వ రాజ్యముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందించనున్నట్లు చెప్పారు. కృష్ణపట్నం పోర్టును తిరుపతి జిల్లాకు తరలించాలన్న గత ప్రభుత్వ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం సరిచేసి, కృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరి మూడు మండలాలు, గూడూరును నెల్లూరు జిల్లాలో కొనసాగించిందని చెప్పారు. ప్రజల ఆమోదం మేరకే జిల్లాల పునర్విభజన చేపట్టామని, నెల్లూరు జిల్లాకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రపంచవ్యాప్తంగా స్టేట్స్‌మన్‌గా గుర్తింపు పొందారని, ఆయనపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. జిల్లాకు పూర్వ వైభవం తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని, ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం ధీమా వ్యక్తం చేశారు.

## పినాకిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ మేయర్‌కు ఆత్మీయ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సన్మానం నెల్లూరు నగరంలోని దర్గామిట్ట ప్రాంతంలో ఉన్న నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఐతా భాస్కర్, సెక్రటరీ విశ్వనాధ్, ట్రేషరర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.రూప్ కుమార్ యాదవ్‌ని నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఇంచార్జ్ మేయర్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని జేమ్స్ గార్డెన్ ప్రాంతంలో ఉన్న ఇన్చార్జ్ మేయర్ కార్యాలయంలో గురువారం నాడు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జ్ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్‌కి తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి అనంతరం శాలువాతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ...నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ప్రజలందరికీ 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఆ భగవంతుని దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆ భగవంతుని చల్లని చూపు, దయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఉండాలని కోరుకుంటున్నానన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రం మరింతగా ముందడుగు వేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు గౌరవ నీయులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మరియు ఇతర శాసనసభ్యులు సమిష్టి కృషితో నెల్లూరు జిల్లా అభివృద్ధి వైపు దూసుకు పోవాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఈ సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. మరో సారి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.





## అధికారులు, ప్రముఖుల రాకతో సందడిగా మారిన మంత్రి నారాయణ నివాసం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులోని మంత్రి పొంగూరు నారాయణ నివాసంలో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. రాజకీయ ప్రముఖులు, అధికారులు, టిడిపి నేతలు ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు పోటీపడ్డారు. ఉదయం నుంచి ఆయన నివాసానికి కార్యకర్తల రాక పెరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నేతలను మంత్రి పొంగూరు నారాయణ ఆప్యాయంగా పలకరించారు. అభిమానుల కోరిక మేరకు కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. ప్రజలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. పలువురు ప్రముఖులు మంత్రికి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసమే మేము ఉన్నామని, అహర్నిశలు వారి శ్రేయస్సు కోసం పాటుపడతామని మంత్రి నారాయణ తెలిపారు.. స్థానిక నివాసంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టనష్టాలకు తోడుగా ఉంటామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు చిన్నకష్టం వచ్చినా పరిష్కరించి వారికి తోడుగా ఉంటామన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఈస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించిన నగర మేయర్

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నగర అభి వృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వ్యస్తీకరణ చేయడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివా సరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ పరిధిలో ఆశిల్ మెట్ట వద్ద ఉన్న ఈస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, కార్పొరేటర్లు కెల్లా సునీత, అప్పారి శ్రీవిద్య, గొలగాని మంగ వేణి, గేదెల లావణ్య, గొలగాని వీరారావు జోనల్ కమిషనర్ కె.శివ ప్రసాద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యస్తీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా ఈస్ట్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రజలకు చేరువలో పాలకులు అధికారులు ఉంటే అభివృద్ధి సంక్షేమం అమలు చేసేందుకు వీలవుతుందని అందుకు అనుగుణంగా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రస్తుతం ఉన్న 8 జోన్లకు బదులుగా



10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందని అందులో భాగంగా ఈస్ట్ జోనల్ కార్యాలయాన్ని నేడు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యస్తీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా ఈస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. త్వరలో జరగబోయే తూర్పు జోన్ స్థాయి సమీక్ష సమావేశానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రతిపాదనలు నివేదిక రూపంలో సిద్ధం చేసి ఉంచాలని జోనల్ కమిషనర్ శివప్రసాద్‌కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోనల్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇల్లు బాగుంది, ఇక పల్లె బాగుండాలి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా స్పష్టమైంది. ఇటు సొంత పార్టీ నేతలు, అటు విపక్ష నాయకుల వ్యూహాల మధ్య బలమైన నేతగా గుర్తింపు తెచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రయత్నం సఫలమైంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, పంచాయతీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎవరి స్థానం ఏంటో నిర్దిష్టంగా తేల్చేశాయి. బీఆర్ఎస్ బలం పెద్దగా పెరగలేదు. ఎంపీ ఎన్నికల్లో 8 స్థానాలు గెలుచుకున్న బీజేపీ పంచాయతీ పోరులో చతికిల పడింది. మొత్తంగా చూస్తే ఇప్పటికీ పంచాయతీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌పై రెట్టింపు కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగరవేయడం ఆషామాషీ విషయం కాదు. ఉన్న వనరులతో పాలన గాడి తప్పకుండా నడపడం ఒక ఎత్తయితే, పరిపాలనకు వన్నె తెచ్చే నిర్ణయాలు తీసుకోవడం ఇంకో ఎత్తు. ఇలాంటి నిర్ణయాలే గతంలో తెలుగు ప్రజల జీవితాల్లో తిరుగులేని మార్పు తెచ్చాయి. ఆ నిర్ణయాలు తీసుకున్న నాయకుల్ని కూడా ఇంకోస్థాయిలో నిలబెట్టాయి. గత నాయకుల లాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడపడుచులకు ఉచిత రవాణా సౌకర్యం, రేషన్ షాపుల్లో సన్నబియ్యం నిర్ణయాలతో తనదైన ముద్రవేశారు. ఇంకా చాలా అంశాల్లో తనదైన పాలనాపరమైన నిర్ణయాలకు సంసిద్ధులవుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రయాణం మిగతా నాయకులకు పూర్తి భిన్నం తొలి నుంచీ ఆయన మామూలు నిర్ణయాల కన్నా భిన్నమైన పంథా ద్వారా ముందుకు వెళ్లారు. అందుకే ఏ రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చి కూడా చట్టసభల్లోకి అడుగుపెట్టి, తర్వాత పదహారేళ్లకే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారు. ఆయన ఇప్పుడు పల్లె జీవితాన్ని మార్చడానికి కూడా అదే దారిలో వెళ్లగలగాలి. పంచాయితీ ఎన్నికలకు ముందు మేము పల్లెల్లో తిరిగినప్పుడు ఒకటే అనిపించింది? ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఒక్కో ఇల్లు బాగానే ఉంది. కానీ ఊరుగా చూసినప్పుడు వసతుల లేమి, అభివృద్ధి లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు వస్తున్నాయి. అదే స్థాయిలో ఊరికి ప్రభుత్వ నిధులు అందడం లేదు. రెండు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో నేరుగా లబ్ధిదారులకు ధనాన్ని బదిలీ చేసే పథకాలు ఊపందుకున్నాయి. అవినీతికి ఆస్కారం లేకుండా చేసేందుకు రూపుదిద్దుకున్న ఈ పథకాలు చాలా చోట్ల రాష్ట్రాలకు ఆర్థికంగా భారంగా మారాయి. అయినప్పటికీ రేవంత్ ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భారాన్ని బాధ్యతగా తీసుకొని మోస్తున్నాయి. అంతవరకు బాగానే ఉన్నా కొన్నిచోట్ల పరిస్థితులు అంతకంతకూ తీసికట్టుగా మారుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా మారుతోంది. ఓ గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటే వ్యక్తిగత పథకాలు 100 మందికి గాను 90 మందికి సాఫీగా అందుతున్నాయి. ఏడాదికేడాది ఆ సంఖ్య పెరుగుతూ వస్తోంది. కానీ గడిచిన పదేళ్లలో ఆ గ్రామ పరిస్థితికి, ప్రజల జీవన ప్రమాణాలకు అద్దంపట్టే సమస్యలు ఇంకా అలాగే వున్నాయి. చాలా ప్రభుత్వ స్కూళ్లలో వంటగది, మరుగు వసతి లేవు, మురుగు కాలువలు లేవు, గుంటలుపడి రోడ్లు దెబ్బతిన్నాయి. మిషన్ భగీరథ పాక్షిక సఫలత మూలంగా ఇంకా తాగు నీరు సమస్య చాలా గ్రామాల్ని పట్టిపీడిస్తూనే ఉంది. ఇలా గ్రామస్థాయిలో ఎన్నో సమస్యలు పేరుకుపోయి ఉన్నాయి. వీటికి పరిష్కారం కోసం ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంత ప్రయత్నించినా ఫలితం అంతంతమాత్రమే. అధికారుల నుంచి వస్తున్న సహజ సమాధానం 'డబ్బులు ఎక్కడ?' అన్న ప్రశ్న మాత్రమే. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. 90 శాతం ప్రజల సమస్యలు, బాధలు కేవలం 12 డిపార్ట్‌మెంట్‌ల ద్వారా తీర్చబడతాయి. వాటికి బడ్జెట్లో భారీగా నిధులు కూడా ప్రతి సంవత్సరం కేటాయించుకుంటాం. కానీ ఆ నిధులు గ్రామాల దాకా రావన్నది ఈ 75 సంవత్సరాల అనుభవ సారాంశం. ఈ 12 శాఖల్లో దాదాపు 2 లక్షల కోట్లకు పైగా ప్రతి ఏడాది వ్యయం అంచనాలున్నాయి. ఇందులో కేవలం 2శాతం నిధుల్ని ప్రత్యక్షంగా పల్లెలకు ఇవ్వగలిగితే చాలు. తెలంగాణలో ఉన్న దాదాపు 12,800 గ్రామ పంచాయతీలకు గాను వస్తున్న కేంద్ర నిధులు రూ.3,000 కోట్లు మాత్రమే. ఒక్కో గ్రామానికి సగటున ఏడాదికి 50 లక్షల నిధులు ఇవ్వాలన్న ఇంకా రూ.3,500 కోట్లు అవసరం. ఈ నిధుల్ని నేరుగా ఆ గ్రామాల్లో ఇవ్వలేకపోయినా ముఖ్యమైన 12 ప్రభుత్వ మంత్రిత్వ శాఖల ద్వారా ఖర్చు చేసే అవకాశం ఉంది. స్థానిక ఎమ్మెల్యే, సర్పంచులతో పాటు కలెక్టర్‌ను బాధ్యునిగా చేస్తూ ఏటా రూ.25 కోట్లు ఎమ్మెల్యే నిధులు కేటాయిస్తే, మూడు నాలుగేళ్లల్లో గ్రామీణ తెలంగాణ స్వరూపమే మారిపోతుంది. గ్రామసీమల్లోకి ప్రత్యక్ష నిధులను మళ్లించినందుకే బిహార్‌లో నితీష్, ఒరిస్సాలో నవీన్ పట్నాయక్ సుదీర్ఘకాలం పరిపాలించగలిగారు. అంతేకాదు ఒకప్పుడు వెనకబాటుతనానికి అద్దంపట్టిన ఆ రాష్ట్రాలు ఇప్పుడు ప్రగతి పథంలోకి వెళ్తున్నాయి. అభివృద్ధి చేయాలంటే డబ్బులు లేవనే సమాధానం కన్నా కాస్త సృజనాత్మకత, సరికొత్త ప్రయోగాలు మేలైన పరిష్కారం. కొత్తగా ఆలోచించడమే కాదు, రాజకీయంగా దొరికిన పట్టును పల్లె జీవన ప్రమాణాల్ని మార్చడానికి ఇంధనంగా మార్చుకునే సాహసం చేయగలగాలి. ఇలాంటి సాహస నిర్ణయాలే రేవంత్‌ను దేశ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించగలిగే స్థాయికి తీసుకువెళ్లగలవు. గ్రామీణ తెలంగాణాన్ని ప్రగతి పథంలో నడపడానికి మరికొన్ని సాహసోపేత నిర్ణయాలు తీసుకోగలిగితే రేవంత్ పల్లె ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారు. తెలంగాణ పల్లె ప్రగతి రథాన్ని పరుగులు పెట్టించడానికి ఇదే సరైన తరుణం.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఆళ్ల శ్రీను దంపతులు, అధికారులు - వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన అభిమానులు నాయకులు**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నూతన ఆంగ్ల ఏడాదిని కూటమి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన నేత జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ని పలక రించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ వార్డుల నుంచి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెం క్యాంపు కార్యాలయానికి గురువారం భారీగా తరలివచ్చారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు.
అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు పాలనలో, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ తోడ్పాటుతో ఆంధ్రప్రదేశ్‌లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.
పేదల సంక్షేమంతో పాటు ఏపీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గ పరిధిలోని కూటమి వార్డు శ్రేణులతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి భారీగా నాయకులు తరలి వచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు, అంతోనీ శేఖర్, సునీత ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ఉన్నత అధికారులు, వివిధ గ్రామ సంఘాల పెద్దలు, యూనియన్ల నేతలు శాసన సభ్యులు వంశీ కృష్ణని కలిశారు.

# ఉత్తర నియోజకవర్గంలో నూతన నార్త్ జోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఉత్తర నియోజక వర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయాన్ని ఈరోజు ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్గర్, జోనల్ కమిషనర్ రాము, స్థానిక కార్పొరేటర్లు వెంకటరమణ, కామేశ్వరి, లీలావతి, శ్యామల దీపిక పాల్గొన్నారు. నగర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన నార్త్ జోన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 14, 24, 25, 26 వార్డులను నూతనంగా నార్త్ జోన్ కార్యాలయ పరిధిలోకి తీసుకువచ్చారు. ప్రజలకు మరింత సమీపంగా పరిపాలనా సేవలు అందించే దిశగా ఏర్పాటు చేసిన ఈ నూతన కార్యాలయాన్ని ఈరోజు అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పశ్చిమ నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. నియో జకవర్గ పార్టీ ఇంచార్జ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మళ్ల విజయ్ ప్రసాద్ హాజరై వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సరాన్ని ఉత్సాహంగా స్వాగతించారు. కేక్ కట్ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సాహాలతో వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా మళ్ల విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమృద్ధిని తీసుకు రావాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పార్టీ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మన్యాల శ్రీనివాస్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ మరియు 29వ వార్డు జనసైనికులు కార్యకర్తలు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరం జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన దక్షతతో ముందుకు అడుగులు వేస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్ రాజకీయంగా మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పెందుర్తి గిరిబాబు, పల్లా రమేష్, నారాయణ, నడుపూరి రాజు, కర్రి చిన్ని, వై.మురళీకృష్ణ, ఇళ్ళపు శ్రీనివాస్, అంగటి సురేష్, చెన్న ప్రవీణ్, మజ్జి అప్పలరాజు, టైలర్ సతీష్, జోజి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వాసుపల్లి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ భూలోక వైకుంఠ దర్శనం లభించడం సామాన్య విషయం కాదన్నారు. స్వామివారిని దర్శించుకోవాలన్నా ఆయన ఆశీస్సులు ఉండాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా సంతోషంగా ఉండాలని వాసుపల్లి ఆకాంక్షించారు. అలాగే ప్రజానేత జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజల కోరుకుంటున్నా విధంగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి సుపరి పాలన అందించేలా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని కోరారు.

## రెవెన్యూ డివిజన్ మార్పుపై తెదేపా హర్షం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుండి తప్పించి పెద్దాపురం డివిజన్ కు మార్పు చేయటం పట్ల పలువురు టీడీపీ నేతలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణ తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు సామర్ల కోట పట్టణం, సామర్లకోట మండలాలు కాకినాడ డివిజన్లో ఉండడంతో రెవెన్యూ పరంగా ఏదైనా అవసరం ఉంటే కాకినాడ వెళ్ళాల్సి వస్తుందటంతో కొంత మేరకు ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ పరిస్థితుల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కృషితో సామర్ల కోట మండలాలను పెద్దాపురం డివిజన్‌ను బదిలీ చేశారు. డివిజన్ మార్పుతో అన్ని విధాల ప్రజలకు మంచి ఫలితం ఉంటుందని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన కూటమి నాయకులు



**అల్లవరం, (రాజధాని వార్తలు):** 2026 నూతన సంవత్సర వేడుకలను కూటమి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లవరం మండలం ఓడలరేవు సెంటర్‌లో కూటమి నాయ కులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలందరికీ మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పినపోతు రామకృష్ణ, కలిగితి ఏసు రత్నం, పెచ్చెట్టి రామకృష్ణ, అవినిగడ్డ వెంకటరాజు, కోలా అర్జున రావు, అవినిగడ్డ సత్తిరాజు, కొల్లు రాజు, పెచ్చెట్టి సత్యనారాయణ, కామాడి గంగ భవాని, బడుగు సత్యనారాయణ, గుబ్బల శ్రీను, ఏడుకొండలు, పొన్నమండ కనకరాజు, నల్లి సత్యనారాయణ, కడలి గోపాలకృష్ణ, తాడి కమలనాభం తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటి జనరేషన్‌కి ఆ చిత్రం గుండమ్మ కథలాంటిది!



తరాలు మారినా తరగని వినోదాలు పంచే సినిమాలు కొన్ని ఉంటాయి. మహానటులు ఎన్టీఆర్-ఏఎన్నార్ కాంబినేషన్‌లో రిలీజ్ అయిన మల్టీస్టారర్ 'గుండమ్మ కథ' అలాంటి చిత్రాల్లో ఒకటి. నాటి క్లాసిక్ చిత్రాల్లో 'గుండమ్మ కథ'కు ప్రత్యేక స్థానం ఉంది. ఆరు దశాబ్దాల తర్వాత కూడా ఆ సినిమా గురించి తెలుగు ప్రేక్షకులు ఇంకా మాట్లాడుకుంటున్నారంటే? ఆ సినిమా గొప్పతనం గురించి ప్రత్యేకంగా వర్ణించాల్సిన పనిలేదు. ఇప్పటికీ అలాంటి 'గుడండమ్మ' లు చాలా లోగిళ్లలో అక్కడక్కడా కనిపిస్తుంటారు. ఇప్పటి జనరేషన్ యువతికి వారి తల్లిదండ్రులు పాత రోజుల్ని చెప్పే క్రమంలో గుండమ్మ కథ గురించి చెబుతుంటారు. తెలుగు సినిమా చరిత్రలో 'గుండమ్మ కథ' అంతటి ఖ్యాతికెక్కింది. తాజాగా ఇలాంటి గొప్ప క్లాసిక్ చిత్రంతోనే 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రాన్ని విక్టరీ వెంకటేష్ సతీమణి నీరజ పోల్చడం విశేషం. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన 'నువ్వు నాకు నచ్చావ్' నిన్నటి రోజున రీ రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రమోషన్‌లో భాగంగా 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రాన్ని నిర్మించిన స్రవంతి రవికిషోర్..ఆ సినిమాకు మాటలు అందించిన త్రివిక్రమ్ ముచ్చట్లలో భాగంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రిలీజ్‌కు ముందు ఈ చిత్రాన్ని రామానాయుడు ఫ్యామిలీ కోసం అదే స్టూడియోలో ప్రివ్యూ వేసారు. ఆ సమయంలో నిర్మాతతో పాటు, త్రివిక్రమ్ కూడా అక్కడే ఉన్నారు. ఆ డిస్కషన్ ఆయన మాటల్లోనే..” సినిమా చూసిన అనంతరం వెంకటేశ్ శ్రీమతి ఒక మాట చెప్పారు. 'ఇప్పుడు మనమందరం కూడా ఎప్పుడు మనసు బాగో లేకపోయినా ఎలా 'గుండమ్మ కథ'ను చూస్తున్నామో, తర్వాత జనరేషన్ వాళ్లు కూడా గుండమ్మ కథలా 'నువ్వు నాకు నచ్చావ్ 'సినిమా చూస్తారని' అన్ని అన్నారు. రీ-రిలీజ్ సందర్భంగా ఆ మాట త్రివిక్రమ్ గుర్తు చేసుకుని అప్పటి సందర్భంలోకి వెళ్లారు.

ఆవిడ చెప్పింది అక్షర నిజమని అని మరోసారి తనకు అనిపిస్తుందని గురూజీ అన్నారు. వెంకటేష్ సతీమణి నీరజ పెద్దగా సినిమా ఈవెంట్లలో కనిపించరు. సినిమా కుటుంబం గల ఇంటికి కోడలిగా వెళ్లినా ఆమె సినిమా ఫంక్షన్స్‌లో..మీడియాలో అస్సలు కనిపించరు. చాలా ప్రయివేట గా ఉంటారు. భర్త వెంకటేష్ సినిమా ఈవెంట్లకు కూడా హాజరవ్వరు. ఇల్లు..కుటుంబం తప్ప మరో ధ్యాస లేకుండా ఉంటారు. అలాంటి నీరజ నోట ఆనాడే 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రం గురించి అంత గొప్పగా జడ్ఛ్ చేసారంటే చిన్న విషయం కాదు. మాటల మాంత్రికుడినే తన జడ్జ్‌మెంట్‌తో ఫిదా చేసారు. మరి సతీమణి జడ్జిమెంట్‌పై వెంకటేష్ ఏమంటారో ఏడు కోట్ల బడ్జెట్‌లో నిర్మించిన ఈ చిత్రం 2001లో రిలీజ్ అయింది. బాక్సాఫీస్ వద్ద 18 కోట్ల వసూళ్లను సాధించింది.

# ప్రభాస్ పెళ్లి.. ఇంట్రెస్టింగ్ మ్యాటరే కానీ..?



రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో అతని పెళ్లి మ్యాటర్ ని హైలెట్ అవ్వకుండా చేశారు. మొన్నటిదాకా ప్రభాస్ పెళ్లిపై అటు మీడియాలో ఇటు ఆడియన్స్‌లో ఒక రేంజ్‌లో డిస్కషన్స్ జరిగాయి. రీసెంట్‌గా రాజా సాబ్ ఈవెంట్‌లో కూడా యాంకర్ సుమ ప్రభాస్ పెళ్లి ప్రస్తావన తెచ్చింది. ఐతే ప్రభాస్ పెళ్లి అనేది ఇంట్రెస్టింగ్ టాపిక్ అయినా అది విని విని ఆడియన్స్‌కి బోర్ కొట్టేసింది. అంతకన్నా ప్రభాస్ చేస్తున్న సినిమాలు ఎక్కువ హైప్ ఎక్కిస్తున్నాయి. టాలీవుడ్ నుంచి ప్రభాస్ ఒక్కడే దాదాపు అరడజను సినిమాల దాకా లైన్‌లో పెట్టాడు. ఒకదాన్ని మించి మరొకటి అనేలా ఈ సినిమాలు ఉన్నాయి. మిగతా హీరోలు ఒకటి లేదా రెండు సినిమాలు మాత్రమే లైన్‌లో పెట్టగా ప్రభాస్ ఒక్కడే వరుస పాన్ ఇండియా సినిమాలతో అదరగొట్టేస్తున్నాడు. ఐతే ప్రభాస్ పెళ్లి కన్నా ఇప్పుడు అతను చేసే సినిమాల మీదే ఫ్యాన్స్ ఎక్కువ క్రేజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్ కూడా స్టిల్ బ్యాచిలర్‌గా ఉన్నారు. పెద్ద పెద్ద పొలిటీషియన్స్ కూడా వారు జీవితాంతం బ్యాచిలర్‌గానే ఉండిపోయారు. ఐతే ప్రభాస్ అలా బ్యాచిలర్‌గా ఉంటాడని కాదు కానీ ఎంతో గొప్ప గొప్ప వాళ్లే పెళ్లి విషయంలో లేట్ అయినప్పుడు డార్లింగ్ ప్రభాస్ లేట్ చేయడంలో తప్పులేదు. ప్రభాస్‌ని చూసుకుని మరికొంతమంది పెళ్లి విషయంలో లేట్.. ప్రభాస్‌ని చూసుకుని మరికొంతమంది పెళ్లి విషయంలో లేట్ చేస్తున్నారు. రీసెంట్‌గా అనగనగా ఒక రాజు హీరో నవీన్ పొలిశెట్టి కూడా పెళ్లెప్పుడు అంటే ప్రభాస్ మ్యారేజ్ తర్వాతే అని అన్నాడు. అంటే ఈ హీరోలంతా కూడా పెళ్లి కన్నా వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడమే ముందు లక్ష్యంగా పెట్టుకున్నారు. టాలీవుడ్‌లో ప్రభాస్, రామ్, నవీన్ పొలిశెట్టి, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ ఇలా స్టార్ హీరోల నుంచి యువ హీరోల దాకా పెళ్లి విషయంలో టైం తీసుకుంటున్నారు. మిగతా పరిశ్రమల్లో కూడా ఇలానే కొంతమంది హీరోలు పెళ్లి కాదు కెరీర్ ముఖ్యమని చెబుతున్నారు. ఐతే ప్రభాస్ పెళ్లిపై దాదాపు పదేళ్లుగా డిస్కషన్స్ నడుస్తూనే ఉన్నాయి. బాహుబలి టైంలోనే ఈ సినిమా పూర్తయ్యాక పెళ్లి చేసుకుంటానని ప్రభాస్ చెప్పాడు. కానీ అది జరగలేదు. ప్రభాస్ దారిలోనే కొంతమంది యువ హీరోలు కూడా మా ముందు ప్రభాస్ ఇంకా స్టిల్ బ్యాచిలర్‌గా ఉన్నాడు. ఆయన పెళ్లి చేసుకున్నాకే మా పెళ్లి అంటున్నారు. టాలీవుడ్‌లో ప్రభాస్‌తో పాటు పెళ్లి ఈడు దాటినా పెళ్లి చేసుకోని హీరోలు చాలామంది ఉన్నారు. అందుకే వారి పెళ్లి టాపిక్ కన్నా వారు చేస్తున్న ఇంట్రెస్టింగ్ సినిమాల గురించి డిస్కషన్ చేస్తున్నారు.

# సాయిపల్లవిని ఇబ్బంది పెట్టిన దురంధర్?



దక్షిణాదిన ఎదురేలేని స్టార్‌గా వెలిగిపోతోంది సాయిపల్లవి. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్‌లో నటిస్తోంది. అసలు జయాపజయాలతో పని లేని నటిగా వరుస అవకాశాలు అందుకుంటోంది. తనదైన నటన, అద్భుత డ్యాన్సింగ్ స్కిల్‌తో ఇప్పటికే పరిశ్రమలోకి వేవ్స్ పంపిన సాయిపల్లవి ఇటీవల వరుసగా పాన్ ఇండియన్ సినిమాల్లో అవకాశాలు అందుకుంటోంది. ముఖ్యంగా నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణం'లో సీతాదేవి పాత్రలో అవకాశం అందుకుంది ఈ భామ. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్నారు. దీంతో పాటు మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించిన రొమాంటిక్ డ్రామా 'మేరే రహో' విడుదలకు సిద్ధమైంది. సాయిపల్లవి మరోసారి క్లాసిక్ మూవీతో ఫ్యాన్స్‌ని అలరించనుంది. అయితే సాయిపల్లవి సినిమాకి 'దురంధర్' బిగ్ బ్రేక్స్ వేసాడని గుసగుస వినిపిస్తోంది. నిజానికి 'మేరే రహో' చిత్రాన్ని గత ఏడాది డిసెంబర్ 12న విడుదల చేయాలని ప్లాన్ చేసారు. కానీ అనూహ్యంగా వాయిదా పడింది. దీనికి కారణం రణ్‌వీర్ సింగ్ నటించిన 'దురంధర్' అద్భుతంగా ఆడుతుండటమే. ఈ చిత్రం విడుదలై కొన్ని వారాల పాటు అద్భుత వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో కార్తీక్ ఆర్యన్ రొమాంటిక్ కామెడీ కూడా విడుదలైంది. దీంతో ఇది సరైన సమయం కాదని భావించి అమీర్ ఖాన్ బృందం ఈ చిత్రాన్ని తరవాత విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు 2026 వేసవిలో విడుదల కానుంది. పరిశ్రమలోని ప్రముఖులు జూలై రిలీజ్ సరైన ఆలోచన అని సూచిస్తున్నారు. 'మేరే రహో' మూవీ చిత్రీకరణ సహా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయింది. ఏప్రిల్ 2025 నాటికి టాకీ చిత్రీకరణ ముగిసింది. ఈ ప్రాజెక్ట్ మార్కెటింగ్ బాధ్యతలను స్వయంగా ఆమిర్ ఖాన్ చూసుకుంటున్నారు. ట్రేడ్ ప్రకారం.. రిలీజ్ తేదీని వాయిదా వేయడం వెనక అమీర్ కీలక పాత్ర పోషించారు.

డిసెంబర్ చాలా ఒత్తిడితో కూడిన సమయం. దురంధర్ అద్భుతంగా ఆడుతోంది. కార్తీక్ సినిమా కూడా వచ్చింది. అందుకే దీనిని వాయిదా వేసారని తెలుస్తోంది. 'మేరే రహో' వంటి కంటెంట్ ఆధారిత ప్రేమథా చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆ రెండిటితో పోటీపడి బలమైన స్థానం సంపాదించుకోవడం కష్టమని ఆ అంతర్గత వ్యక్తి పేర్కొన్నారు. అందుకే జూలై సరైన సమయం అని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ సినిమాకి ఎక్కువ స్క్రీన్లు అవసరమని కూడా అమీర్ భావిస్తున్నారట. సాయి పల్లవి- జునైద్ ఖాన్ నటించిన ఈ చిత్రం 2016 థాయ్ రొమాన్స్ 'వన్ డే' చిత్రానికి హిందీ రీమేక్. ఈ చిత్రానికి సునీల్ పాండే దర్శకత్వం వహించారు. ఇది సాయి పల్లవికి ఒక కీలక మైలురాయి. మేరే రహో అధికారిక విడుదల తేదీ ఇంకా ప్రకటించలేదు.

# మన శంకరవరప్రసాద్ గారు.. అసలు సర్‌ప్రైజ్ ఆ రోజే..




మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్ అనగానే అందరూ ఒక ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ని ఊహించుకున్నారు. కానీ 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి వస్తున్న అప్డేట్స్ చూస్తుంటే లెక్క మారుతున్నట్లు అనిపిస్తోంది. సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమా ప్రమోషన్ల జోరు పెంచేసిన చిత్ర బృందం, తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను ప్రకటించి ఫ్యాన్స్‌లో హీట్ పెంచేసింది. జనవరి 4న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈ అనౌన్స్‌మెంట్‌తో పాటు వదిలిన పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వైట్ షర్ట్, డార్క్ ప్యాంట్ వేసుకుని, చేతిలో షాట్ గన్ పట్టుకుని మోకాళ్ళపై కూర్చున్న చిరంజీవి లుక్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. చుట్టూ గాల్లో ఎగురుతున్న కాగితాలు, వెనుక యాక్షన్ మూడ్ చూస్తుంటే.. ఇది కేవలం కామెడీ మాత్రమే కాదు, పక్కా మాస్ యాక్షన్ డ్రామా అని స్పష్టంగా అర్థమవుతోంది. బాస్ లుక్‌లో ఆ రగ్గడ్ నెస్, స్టైల్ చూస్తుంటే వింటేజ్ చిరు గుర్తుకు వస్తున్నారు. సాధారణంగా అనిల్ రావిపూడి సినిమాలు అంటే నవ్వులు, ఫ్యామిలీ ఎమోషన్స్ ఎక్కువగా ఉంటాయి. కానీ ఈ పోస్టర్‌లోని విజువల్స్ చూస్తుంటే, ఈసారి ఆయన రూట్ మార్చి క్రైమ్ డ్రామా ఛాయలతో కూడిన హై వోల్టేజ్ యాక్షన్‌ని దించేలా ఉన్నాడు. “మాస్” ఎలిమెంట్స్‌ని దట్టించి, చిరంజీవి ఇమేజ్‌కి తగ్గట్టుగా ఒక పవర్ ఫుల్ కథను సిద్ధం చేసినట్లు ఈ లుక్ హింట్ ఇస్తోంది. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు మాస్ ఫ్యాన్స్‌కి కూడా ఈ సినిమా ఒక విందు భోజనంలా ఉండబోతోంది. ఈ సినిమాకు ఉన్న మరో ఆయుధం విక్టరీ వెంకటేష్. ఆయన ఒక కీలక పాత్రలో నటిస్తుండటంతో ఇది ఈ సీజన్‌లోనే అతిపెద్ద మల్టీస్టారర్‌గా మారింది. చిరు వెంకీ కాంబినేషన్ స్క్రీన్ మీద చూడటం అనేది ఆడియెన్స్‌కి ఒక కన్నుల పండుగ. అలాగే లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండటం సినిమా స్పాన్‌ని మరింత పెంచింది. ఇప్పటికే భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం సినిమాపై బజ్‌ని పీక్స్‌కి తీసుకెళ్లింది. “మీసాల పిల్ల”, “సంక్రాంతి అదిరిపోద్ది” వంటి పాటలు చార్ట్ బస్టర్స్‌గా నిలిచి సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో వైరల్ అవుతున్నాయి. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మాణ విలువలు కూడా చాలా గ్రాండ్‌గా ఉన్నాయని పోస్టర్స్ చూస్తుంటేనే అర్థమవుతోంది. జనవరి 4న ట్రైలర్‌తో అసలైన విశ్వరూపం చూపించడానికి టీమ్ రెడీ అయ్యింది. ఇక సినిమా రిలీజ్ విషయానికి వస్తే, జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. సంక్రాంతి పండగకు ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ పర్ఫెక్ట్ సినిమాగా 'ఎంఎస్‌జి' నిలుస్తుందని, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ట్రైలర్‌లో అనిల్ రావిపూడి ఇంకెన్ని సర్ప్రైజ్‌లు దాచాడో చూడాలి.

# కలెక్టర్ విజ్ఞప్తికి స్పందించిన కార్పొరేషన్ ఉద్యోగులు

## - సంక్షేమ వసతి గృహాల కోసం రూ.50 వేల విరాళం



**కాకినాడ, (రాజధాని వార్తలు):** జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విజ్ఞప్తికి స్పందిస్తూ కాకినాడ నగరపాలక సంస్థ ఉద్యోగులంతా ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతుల కల్పనకు అవసరమైన రూ.50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, ఏసీపీ శ్రీధర్, స్మార్ట్ సిటీ ఏఈ సత్య తదితరులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ పిలుపు మేరకు సంక్షేమ వసతి గృహాలకు కనీస సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగస్వాములవ్వడం గర్వకారణమని పేర్కొంటూ, కార్పొరేషన్ ఉద్యోగులంతా కలిసి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ ఔదార్యానికి జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ ఉద్యోగులను అభినం దించారు.

# ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజుకి చేతి సంచి అందజేసిన ధూళిపూడి

**కాకినాడ, (రాజధాని వార్తలు):** నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణ బాధగా స్వీకరించాలని తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి) అన్నారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ఆదేసానుసారం నూతన సంవత్సర వేడుకలు పర్యావ రణ పరిరక్షణ కాపాడే విధంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా పి.మల్లవరం పంచాయతీ నుండి విళ్ళ సత్యనారాయణ ఆధ్వర్యంలో జామ మొక్కలు, పుస్తకాలు, పెన్నులు తో కూడిన గుడ్డ చేతి సంచిని అందజేశారు, ఇక నుండి ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ సంచులు వాడకం మానాలని శాసనసభ్యులు సుబ్బరాజు అన్నారు, ఈ కార్యక్రమంలో ధూళిపూడి చిట్టిబాబు, దడాల సత్తికొండ, ఉండ్రు శ్రీనివాస్, పితాని వీరబాబు, మన చంటి,



నేతల నాగార్జున, యస్. కిట్ట, క్రాంతి, బుజ్జి, కన్న, సూర్య, బాల వినయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగర అభివృద్ధి - సుందరీకరణకు ప్రజల భాగస్వామ్యం అవసరం


## - ఇన్చార్జి కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ





**కాకినాడ, (రాజధాని వార్తలు):** రానున్న రోజుల్లో కాకినాడ నగరాన్ని అభివృద్ధితో పాటు సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ ఇన్చార్జీ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం కాకినాడ రామారావుపేటలోని కమిషనర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణను అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, టీపీఆర్ఓ శైలజతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రతి అధికారి, సిబ్బంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చివరి గడప వరకు చేరేలా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నగర అభివృద్ధి, పరిశుభ్రత, సుందరీకరణ కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్యాలయ సెక్షన్ హెడ్‌లు, నగరంలోని పలు డివిజన్లకు చెందిన సచివాలయ ఉద్యోగులు, శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు ఇన్చార్జీ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# టైగర్ అలీ నవాబ్‌కి, ఎం.డి.చాంద్ పాషాకి సన్మానం





**కోరుట్ల, (రాజధాని వార్తలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రముఖ మాస్టర్ మైండ్ కంప్యూటర్ విద్య సంస్థ (భారత ప్రభుత్వ ఆమోదిత మరియు అనుబంధ సంస్థ) లో ఈరోజు 2026 నూతన సంవత్సరం సందర్భంగా టైగర్ అలీ నవాబ్ (రాష్ట్ర ఆధ్యక్షులు – తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్), ఎం.డి. చాంద్ పాషా (కోరుట్ల మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు) మరియు శివరాత్రి శివప్రసాద్ (సి.ఈ.ఓ ఆఫ్ మాస్టర్ మైండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్–కోరుట్ల) వారి ఆధ్వర్యంలో టైగర్ అలీ నవాబ్‌ని, ఎం.డి.చాంద్ పాషాని శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

అనంతరం రాష్ట్ర ఆధ్యక్షులు తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ టైగర్ అలీ నవాబ్ మాస్టర్ మైండ్ సి.ఈ.ఓని సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ వర్కింగ్ స్టాఫ్, మేనేజర్ రక్షిత మేడం, స్టాఫ్ భువన్, మేఘన, అఖిల, కావ్య మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# గాంధీ భవన్‌లో సామాజిక నాయకులను సత్కరించిన ప్రముఖ విద్యావేత్తలు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** గాంధీ భవన్ వేదికగా గర్వం, ప్రేరణను నింపే ఓ విశేష సందర్భం ఆవిర్భవించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమ్యూనిటీ అధ్యక్షుడు జనపావెంకట్ రాజం, అలాగే ఎఫ్‌టీఐఐ (పుణే)లో శిక్షణ పొందిన ప్రముఖ సినీ దర్శకుడు, భారత్ తరఫున ఆస్కార్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్ జ్యూరీ కమిటీ సభ్యుడు అయిన ప్రొఫెసర్ జి. సుదర్శన రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై సమాజ సేవలో విశేష కృషి చేసిన ప్రముఖులను సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం జగిత్యాల నివాసి, అంతర్జాతీ య స్థాయిలో గుర్తింపు పొందిన సామాజిక సేవకుడు, గల్ఫ్ గయామ్ వ్యవస్థాపకుడు, ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ అయిన డా. షేక్ చంద్ పాషాతో పాటు, తెలంగాణకు చెందిన డా. సయ్యదా సమీనా పర్వీన్‌ని ఘనంగా సత్కరించారు. డా. సమీనా పర్వీన్ పేరు ప్రతిషా'త్మకమైన వరల్డ్ ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో నమోదవడం విశేషంగా నిలిచింది. సమాజానికి అందించిన విశేష సేవలు, సాధించిన అసాధారణ విజయాలకు గుర్తింపుగా ఈ సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. డా. షేక్ చంద్ పాషా సామాజిక సంక్షేమం, సమాజాభివృద్ధి, గల్ఫ్ గయామ్ ద్వారా ఎన్ఆర్ఐ సమన్వయం వంటి రంగాల్లో చేసిన నిరంతర సేవలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ముఖ్యంగా వెనుకబడిన, అణగారిన వర్గాల జీవితాల్లో ఆయన చేసిన సేవలు అనేక మందికి ఆశాజ్యోతి నింపాయి. అదే సందర్భంలో డా. సయ్యదా సమీనా పర్వీన్‌ని ప్రభుత్వ ఉపాధ్యా యురాలిగా, అంకితభావంతో పనిచేసే విద్యావేత్తగా, కవయిత్రిగా, రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా చేసిన విశిష్ట సేవలకు గాను సత్కరించారు. విద్య, సాహిత్యం, సామాజిక మార్పు పట్ల ఆమె చూపిన నిబద్ధతకు వరల్డ్ ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించడం ఆమె సేవలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఆమె కృషి రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా వెలుపల కూడా విద్యార్థులు, పాఠకులు, సామాజిక వర్గాలకు ప్రేరణగా మారింది. ఈ సందర్భంగా జనపావెంకట్ రాజం, ప్రొఫెసర్ జి. సుదర్శన రావు స్వయంగా మిఠాయిలు తినిపించి, శాలువాలు కప్పి, హృ దయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇద్దరు ప్రముఖులను సత్కరించారు. ఈ కార్యక్రమం ప్రజాసేవకు అంకితమైన వారికి గౌరవం, ప్రోత్సాహం, గుర్తింపును ప్రతిబింబించింది. ఈ వేడుకలో ప్రసంగించిన ప్రముఖులు, ఇలాంటి సత్కారాలు సమాజ సేవకులను మరింత అంకితభావంతో ముందుకు సాగేందుకు ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. డా. చంద్ పాషా అంతర్జాతీయ సేవలను, డా. సమీనా పర్వీన్ విద్యా–సాహిత్య రంగాల్లోని ప్రతిభను ప్రశంసిస్తూ, వారి విజయాలు తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశానికే గర్వకారణమని అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఐక్యత, ప్రేరణ, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. నిజమైన గుర్తింపు అనేది నిబద్ధత, కరుణ, అంకితభావంతో సమాజ సేవ చేసే వారికే దక్కుతుందనే బలమైన సందేశాన్ని ఈ వేడుక స్పష్టంగా చాటింది.

# జల వివాదాల పరిష్కారానికి కేంద్రం సంపూర్ణ సహకారం : కిషన్‌రెడ్డి



**ఢిల్లీ :** జల వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ కమిటీలో KRMB, GRMB చైర్మన్లు, CWC, NWDA చీఫ్ ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు కిషన్‌రెడ్డి.

**సంపూర్ణ సహకారం**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**కృష్ణా జలాల వినియోగంపై వాదనలు..**

ఉదాహరణకు.. కృష్ణా నది జల వివాద పరిష్కారానికి 6 అక్టోబర్ 2023నాడు KWDT–2ను ఏర్పాటు చేసి.. అడిషనల్ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌ను నిర్దేశించింది. రెండేళ్ల కాల వ్యవధి 1 ఆగస్టు, 2025 నాడు ముగిసింది. కృష్ణాజలాల వినియోగంపై వాదనలు నడుస్తోండటంతో దీన్ని మరో ఏడాది (31 జూలై, 2026) పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇలా తెలుగు రాష్ట్రాల జల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అన్నిరకాలుగా సహకరిస్తోంది.

**అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు..**

కాగా, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని చాప్టర్ 9, సెక్షన్ 84 ప్రకారం.. కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగానికి సంబంధించిన విషయంలో సమస్యల పరిష్కారం కోసం అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటైంది. 16, జూలై 2025 నాడు ఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖ (జల్‌శక్తి) మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్న విషయం తెలిసిందే.

**ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో కమిటీ..**

ఈ సమావేశంలో.. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలను ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రస్తావించగా.. వాటిని చర్చించి, సాంకేతికతంగా పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని అపెక్స్ కౌన్సిల్ నిర?యించింది. ఇందుకోసం ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని సూచించింది. డిసెంబర్ 23, 2025 నాడు తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేయడంతో ఇవాళ (శుక్రవారం) కేంద్ర జలవనరుల సంఘం కొత్త కమిటీని నోటిఫై చేసింది.

**కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో..**

ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు. ఈ కమిటీలో తెలంగాణ నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ, ఇంజనీర్ ఇన్ చీఫ్ సభ్యులుగా ఉండగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి.. జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, జలవనరుల శాఖ సలహాదారు, ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్), చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉండనున్నారు. వీరితోపాటుగా.. కృష్ణా నది యాజమాన్య బోర్డు హైదరాబాద్ చైర్మన్, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చీఫ్ ఇంజనీర్, CWC చీఫ్ ఇంజనీర్ కూడా సభ్యులుగా ఉండనున్నారు.

# కడుపులో విషం తగ్గించుకుంటే మంచిది : సీఎం కీలక సూచన

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** కొందరు కడుపులో విషం తగ్గించు కుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకర మన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతు న్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుం టున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. జలవనరులను కలుషితం చేసి కబ్జాలు పెట్టి ఫాం హౌస్‌లు నిర్మించారని.. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారని మండిపడ్డారు. అందుకే ఆ డ్రైనేజీలను కూలగొట్టి.. కబ్జాలపై చర్యలు తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. గతంలో గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60 వేల కుటుంబాలను మరో ప్రాంతానికి తరలించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. యూపీలో గంగా నది ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారన్నారు. నది పరివాహక ప్రాంతాల అభివృద్ధిని బీజేపీ ఎన్నికల అజెండాగా మర్చిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించట్లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నదులు కలుషితం చేసి నివాస యోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ ప్రక్షాళన కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచామన్నారు. 3 సంస్థల జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ చేపడుతున్నట్లు వివరించారు. గోదావరి నుంచి 20 టీఎంసీలు నగరానికి తరలించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

# ప్రజల మధ్యే నూతన సంవత్సరం

## - మజ్జి శ్రీనివాసరావు, ప్రదీప్ నాయుడు సిరమ్మ - జిల్లా పరిషత్ కార్యాలయంలో మిన్నంటిన నూతన సంవత్సర సంబరాలు - వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు









**విజయనగరం, (రాజధాని వార్తలు):** కొత్త ఉత్సాహం, ఆశయాల మధ్య విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయం నూతన సంవత్సర వేడుకలకు వేదికైంది. గురువారం ఉదయం నుండే కార్యాలయ ప్రాంగణం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలంతో కిక్కిరిసిపోయింది. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై యస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గం వైయస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా నలుమూలల నుండి వేల సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అభిమానులు తరలివచ్చి చిన్న శ్రీను, ప్రదీప్ నాయుడు, సిరమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంబరాల్లో మాజీ ఉప ముఖ్య మంత్రి, మాజీ మంత్రి వర్యులు సాలూరు మాజీ ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రావణి, కౌశిక్, నగర కార్పొరేటర్లు, వివిధ మండలాల నుండి వచ్చిన జెడ్పీటీసీలు, ఎంపీపీలు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు మరియు వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కార్యాలయ ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొనగా, వచ్చిన వారందరికీ చిన్న శ్రీను, ప్రదీప్ నాయుడు, సిరమ్మ స్వయంగా అభివాదం చేస్తూ నూతన సంవత్సర ఆకాంక్షలు తెలియజేశారు.

# జనవరి 17న "స్వచ్ఛ రథం" పథకం ప్రారంభం : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి




**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర గ్రామీణ ప్రాంతాలలో పొడి చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణ లక్ష్యంగా "స్వచ్ఛ రథం" పథకాన్ని జనవరి 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాలలో ఉత్పత్తి అయ్యే పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్వచ్ఛరథం, వస్తు మార్పిడి విధానంలో పనిచేస్తూ, ప్రజలు ఇచ్చే పొడి చెత్తకు బదులుగా నిత్యావసర సరుకులు అందిస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ పథకం ద్వారా గృహాల్లో చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసే అలవాటు పెంపొందడంతో పాటు గ్రామీణ పారిశుధ్యం, పర్యావరణ నాణ్యత మెరుగుపడుతుందన్నారు. విజయనగరం జిల్లాలోని 27 మండలాలకు ఒక్కో స్వచ్ఛరథం చొప్పున నెలవారీ అద్దె విధానంలో ఆపరేటర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఉపయోగించిన వాహనాలకు నెలకు రూ.20,000/- నుండి రూ.25,000/- వరకు అద్దె చెల్లించబడుతుందని, ఈ పథకం ఖర్చులు 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ (శానిటేషన్ కంపోనెంట్) నుండి భరించబడతాయని పేర్కొన్నారు. ఈ పథకంలో పాల్గొనదలచిన ఔత్సాహికులు తమ దరఖాస్తులను జిల్లా పంచాయితీ అధికారి, విజయనగరం వారికి 07-01-2026 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులైన ఆపరేటర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

# వైకాపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

## - సందడిగా పార్టీ కార్యాలయం - మాజీ ఎమ్మెల్యే "బొత్స"కు శుభాకాంక్షలు





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో సందడిగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ బొత్స అప్పలనరసయ్య ముందుగా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకు కట్ చేశారు. అనంతరం ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టారు. నియోజకవర్గంలోని గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, గంట్యాడ మండలాల ఎంపీపీ, జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు వరుస క్రమంలో వచ్చి అప్పల నరసయ్యకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది జన సందోహం ఎక్కువ కావడంతో నాయకులు, కార్యకర్తలలో మరింత ఉత్సాహం కనిపించింది.




శుభాకాంక్షలు తెలిపేందుకు పలు శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పోటీపడ్డారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


## - ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి : మంత్రి "కొండపల్లి శ్రీనివాస్"





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** 2026 నూతన సంవత్సర వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక పైన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలందరూ ఈ ఏడాది సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ శాఖల అధికారులు,ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలాగే మాజీ మంత్రి జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ, మాజీ ఎమ్మెల్యే కే.ఏ.నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణలను ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, రాపాక అచ్చమనాయుడు, కొండపల్లి భాస్కరరావు మాజీ మండలపార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మ నాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రితో భేటీ అయిన ఇంచార్జ్ మేయర్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని సంతపేట ప్రాంతంలో ఉన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయంలో ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, దార్ల వెంకటేశ్వర్లు, అల్లంపాటి జనార్దన్ రెడ్డి తదితరులు.

# సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సంచాలకులు డాక్టర్. ఎం.శశి భూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి విద్యార్థి జీవితంలో కొత్త లక్ష్యాలు, కొత్త ఆశయాలను నింపాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, కఠిన శ్రమతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ తన ప్రసంగంలో నూతన సంవత్సరం విద్యార్థులకు విద్యా, వ్యక్తిత్వ వికాసంలో మైలురాయిగా నిలవాలని అన్నారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ, గత సంవత్సరం తమకు అందించిన అవకాశాలు, మార్గదర్శకత్వానికి కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరింత కష్టపడి కళాశాలకు మంచి పేరు తీసుకు వస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికి ఒకరు చెప్పుకొని వేడుకలు ను ఉల్లాసంగా ముగించారు.

# గురవారెడ్డి ఆధ్వర్యంలోఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి నాయకులతో కలిసి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా గురువారెడ్డిని తొట్టంబేడు పిఎసిఎస్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం పట్టణానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, ఏర్పేడు మండల నాయకులు నాగేశ్వరరావు, సురేష్ నాయుడు, నాగరాజు నాయుడు, పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవుల యాదవ్, శ్రీకాళహస్తి మండల యువత నాయకులు సోమశేఖర్ యాదవ్, తదితరులు కలిసి శాలువా పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రా అధికార ప్రతినిధి,ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డితో పాటు రాష్ట్ర వన్నీ కుల క్షత్రియ డైరెక్టర్ మిన్నల్ రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ తీగల చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు,రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు, శ్రీకాళహస్తి పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ రెడ్డి, ఏర్పేడు క్లస్టర్ ఇంచార్జ్ రాఘవేంద్రరావు, పిఎసిఎస్ భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బాల సుబ్రమణ్యం, సీనియర్ పార్టీ నాయకులు డి.నాగేశ్వరరావు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు దొరై రాజు రెడ్డి, పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముని రాజా యాదవ్, పార్టీ నాయకులు సురేష్ నాయుడు, నాగరాజ, సోమశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరును జిల్లా కేంద్రం చేస్తాం : డాక్టర్ రామకృష్ణారావు



**గూడూరు, (రాజధాని వార్తలు):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే గూడూరులో జిల్లా కేంద్రం చేస్తామని ఎంతో కాలంగా ఉన్న రెవెన్యూ డివిజన్ కేంద్రం నేడు మూడు మండలాలకే పరిమితమవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ గూడూరు ఇన్చార్జ్ డాక్టర్ రామకృష్ణారావు వెల్లడించారు గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే గూడూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు అయిందని 19 మండలాలతో కొనసాగిందని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వం ఇటీవల గూడూరు నియోజకవర్గంలోని రెండు మండలాలను తిరుపతిలో మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలిపిందని గూడూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంలో ఇప్పుడు మూడు మండలాలు మాత్రమే ఉన్నా యని అన్నారు పెద్ద రెవిన్యూ డివిజన్‌ను మూడు మండలాలకు పరిమితం చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గూడూరు జిల్లా కేంద్రం చేయడానికి అన్ని వనరులు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గూడూరును జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పంట శ్రీనివాసులు రెడ్డి, పూల చంద్రశేఖర్, వేమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ప్రజలందరి పై దేవుని ఆశీర్వాదాలు ఉండాలి

## - క్రైస్తవ దేవాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** గత ఏడాదంతా ప్రజలందరినీ కాచి కాపాడిన దేవుడు 2026 సంవత్సరం అంతటిలో ఆయన ఆశీర్వాదాలను ప్రజలపై ఉంచుతారని ప్రముఖ దైవజనులు ప్రజలకు ఉద్బోధించారు. 2026 నూతన సంవత్సర వేడుకలు సామర్లకోట పెద్దాపురం పట్టణాల్లో అన్ని క్రైస్తవ దేవాలయాల్లో గురువారం ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరాన్ని ఎదుర్కొనే వాచ్ నైట్ సర్వీస్‌తో ప్రారంభించి గురువారం మధ్యాహ్నం నూతన సంవత్సర ఆరాధన కార్యక్రమంతో వేడుకలను ప్రజలంతా ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా ఆంధ్రజ్యోతి బాప్టిస్ట్ చర్చ్ దైవజనులు రెవరెండ్ బివి రాజు, ప్రముఖ దేవాలయాల్లోని సంఘ కాపరులు మాట్లాడుతూ గడచిన కాలమంతా నిన్న ఇబ్బందులు, అవరోధాలు ఎదురైనా, సమస్యలు మన చుట్టూ కొండలుగా అడ్డగించినా ప్రతి ప్రతికూల పరిస్థితుల నుంచి దేవుడు కాచి కాపాడి విజయాలను దయచేసారన్నారు. అదే రీతిగా ఈ 2026 సంవత్సరంలో మరిన్ని విజయాలతో, మరిన్ని మేలులతో మనలను ఆ దేవత దేవుడు ముందుకు నడిపిస్తారని తెలుపుతూ బైబిల్ గ్రంథం నుండి పలు లేఖనాలను వివరించారు. అలాగే డిసెంబర్ 31వ తేదీ రాత్రి ప్రజలంతా వారి చర్చిలలో చేరి నూతన సంవత్సరాన్ని ఎదుర్కొనే ఆరాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి సంబంధించి సంవత్సర వాగ్దాన కార్డులను దైవజనులు ప్రజలకు అందజేశారు. కాగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా చర్చల్లో పేదలకు వస్త్రదానాలు, పలు ఆటల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రజలు విందు కార్యక్రమాల్లో పాల్గొని ఆనందించారు. ఈ వేడుకల్లో ఆయా సంఘాల కాపరులు శామ్యూల్ ప్రకాష్, డాక్టర్ ఇల్లు సత్య సువార్త రాజు, డాక్టర్ ఇమ్మానుయేల్, డాక్టర్ టీ బ్లెస్సింగ్, మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ చంటి, డాక్టర్ పి ఆనంద్ బాబు, రెవరెండ్ వి జాన్, ఆర్ లాజారస్, డాక్టర్ వల్లూరి నోవాహు, సంఘాల నాయకులు బిఎస్ వందనం, టి సూర్యారావు, జి అన్నపూర్ణ డేనియల్, పి సత్యనారాయణ, అన్ని సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యం.వి.ఐ.లను మర్యాదపూర్వకంగా కలిసిన సి.ఐ.టి.యు నాయకులు

**గూడూరు, (రాజధాని వార్తలు):** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని నెల్లూరు జిల్లా గూడూరులోని ఆర్.టి.ఓ కార్యాలయంలో గురువారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్.కె. అజాద్ జాకీర్, ఏఎమ్‌విఐలు కె.ప్రభాకర్, బి.శాంతి సిఐటియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి బి.వి.రమణయ్య, యూనియన్ నాయకులు ఎస్.శేఖరయ్య, సయ్యద్ మీరాషా, కె.ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# సామర్లకోట విలీనంపై ఆర్డీవో అవగాహన





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వ గెజిట్ ఆదేశాల మేరకు పెద్దాపురం డివిజన్లోకి సామర్లకోట పట్టణ మండల గ్రామాలు విలీనం అయ్యాయని, సామర్లకోట మండలానికి జనవరి 1వ తేదీ నుండి పూర్తిస్థాయిలో రెవెన్యూ సేవలు అందిస్తున్నట్లు పెద్దాపురం ఆర్డీవో కె శ్రీ రమణి అన్నారు. గురువారం సామర్లకోట తహసిల్దార్ కార్యాలయంలో పెద్దాపురం డివిజన్‌లో సామర్లకోట మండల గ్రామాల విలీనంపై సిబ్బందికి, నాయకులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దాపురం ఆర్డీవో కె శ్రీరమణి పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు కాకినాడ రెవెన్యూ డివిజన్‌లో ఉన్న సామర్లకోట పెద్దాపురం డివిజన్లోకి కలిసినట్టు తెలిపారు.
ఇకనుండి సామర్ల కోట మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో పెద్దాపురం ఆర్డీవో డివిజన్‌కు సహకరించాలని కోరారు. ఈ విషయంపై ప్రజలలో అవగాహన తేవాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా టిడిపి నాయ కులు అందుగుల జార్జి చక్రవర్తి మాట్లా డుతూ పెద్దాపురం రెవెన్యూ డివిజన్లోకి సామర్లకోట రెవెన్యూ సేవలు విలీనం కావడానికి కృషి చేసిన పెద్దాపురం నియోజవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహిం చారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ కే పద్మజ, రీసర్వే డిటి వై శ్రీనివాస్, తెలుగుదేశం నాయకులు బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, అందుగుల జార్జ్ చక్రవర్తి, కే సోమేశ్వర రావు, గొల్తి సత్యనారాయణ, కె రవీంద్ర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అవనాం సచివాలయం సిబ్బంది విధులకు డుమ్మా

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** భీమునిపట్నం కార్యాలయంలో పనిచేయాల్సిన సచివాలయం సిబ్బంది న్యూ ఇయర్ వేడుకలకు ప్రాధాన్యత ఇచ్చి విధులకు డుమ్మా కొట్టారు. మండలంలోని అవనాం సచివాలయం ఉద్యోగులు సచివాలయం తలుపులకు తాళాలు వేసి మరి న్యూ ఇయర్ వేడుకలకు ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యమైన పనుల కోసం సచివాలయానికి వచ్చిన లబ్ధిదారులకు తాళాలు వేసి ఉండటంతో అయోమయంలో పడ్డారు. జనవరి 1 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు మంజూరు చేసిందేమోనని ఆలోచనలో పడ్డారు. వాకబు చేయగా సిబ్బంది అందరూ కలసి సర్పంచ్ ఇంటికి వెళ్లినట్లు తెలుసుకుని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజల కోసం పనిచేయాల్సిన సిబ్బంది కార్యాలయం పనివేళల్లో తాళాలు వేసుకుని రాజకీయ నాయకులు చుట్టు తిరగడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సచివాలయాలపై సరైన పర్యవేక్షణ లేక సిబ్బంది



సమయపాలన పాటించడం లేదని, సేవలు అందించడంలో విఫలం అవుతున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి సచివాలయం సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan